మున్సిపల్ ఎన్నికల పరిశీలకురాలిని కలిసిన కలెక్టర్ హైమావతి

పూల మొక్కను అందజేస్తున్న కలెక్టర్

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి: 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రక్రియలో భాగంగా జిల్లాకు విచ్చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మస్రత్‌ఖాన్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.హైమావతి కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకగంఆ కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న చేర్యాల, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలపై ఇరువు చర్చించారు.

31వ తేదీలోగా లైసెన్స్ తుపాకులు డిపాజిట్ చేయాలి

సిపి సాధన రష్మీ పెరుమాళ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ తుపాకులు ఉన్న వ్యక్తులు స్థానిక పోలీసుస్టేషన్లలో డిపాజిట్ చేయాలని సీపీ సాధన రష్మీపెరుమాళ్ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 31వ తేదీలోగా తుపాకులు డిపాజిట్ చేయాలన్నారు. ఎన్నికల కోడ్ పూర్తియిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకోవాలన్నారు. తుపాకులు డిపాజిట్ చేయనివారిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రజలు, ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న హుస్నాబాద్, చేర్యాల, దుబ్బాక, గజ్వేల్ సరిహద్దులో నాలుగు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెక్‌పోస్టులు వద్ద 24 గంటలు తనిఖీలు నిర్వహించడం జరుగతుందన్నారు.

ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త: పట్టణంలో కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్లప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మెదక్‌జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఆర్‌డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నామినేషన్ పత్రాలను, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి కొనసాగాలన్నారు. నామినేషన్ పత్రాలలో తప్పులు నింపకుండా చూడాలన్నారు. నామినేషన్ పత్రాలతో పాటు జత చేసే జిరాక్స్‌కాపీలను సరిచూసి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను నిస్పక్షపాతంగా నిర్వర్తించాలి

సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ పాండు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 28, ప్రభాతవార్త : ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని స్ట్రాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులకు, జోనల్ అధికారులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, జోనల్ అధికారుల విధులు, బాధ్యతలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణకుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, నిఘా బృందాలు సమర్థవంతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలని, సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులువచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. సమావేశంలో ట్రైనింగ్స్ నోడల్ అధికారి రామాచారి, ఎంసిసి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి. అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన...

ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న సాయిబాబా

రామాయంపేట, జనవరి 28, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపల్‌లోని సాధారణ ఎన్నికల సందర్భంగా స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లోని కిటికీలు, వెంటిలేటర్లను మూసివేయించారు. రామాయంపేటలో మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా అక్కడి పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, మేనేజర్ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకురాలు అయేషా

గజ్వేల్/చేర్యాల, జనవరి 28, ప్రభాతవార్త : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్‌ఖానం గజ్వేల్, చేర్యాల మున్సిపాలిటీలో పర్యటించి నామినేషన్ల స్వీకరణను పరిశీలించారు. నిబంధనల ప్రకారం నామినేషన్‌లు స్వీకరిస్తున్నామని సిబ్బంది తెలపగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అన్ని సౌకర్యాలు ఉన్నాయా, హెల్ప్ డెస్క్,ఆయా రిటర్నింగ్ అధికారుల పనితీరును పరిశీలించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు చేయాలన్న 9014192463 కాల్ చేయాలని ఎన్నికల పరిశీలకులు తెలిపారు.

నామినేషన్ల స్వీకరణను పరిశీలిస్తున్న ఆయేషామస్రత్‌ఖానం

అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

*** ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్‌కుమార్ * ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 28, ప్రభాతవార్త జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్‌కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై, జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలనిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జనరల్ అబ్జర్వర్

చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి, అఖిలేష్ రెడ్డి, అరుణ, తులచ్య నాయక్, జగదీష్, కిరణ్ కుమార్, చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి, స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు

ఇక్రిసాట్ ఆడిటోరియంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఇక్రిసాట్ ఆడిటోరియంకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రామచంద్రాపురం, జనవరి 28, ప్రభాతవార్త: రామచంద్రాపురంలోని ఇక్రిశాట్‌లో బుధవారం నిర్వహించిన నేషనల్ ఐపి యాత్ర 2026, వికసిత్ భారత్ 2047 కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ పాల్గొన్నారు. ఇక్రిశాట్ సంస్థ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ ఆండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, పరిశ్రమ వాటాదారులకు ఐపి అవగాహన, రక్షణ, వాణిజ్యకరణను బలోపేతం చేసే లక్ష్యంగా మైక్రో, స్మాల్ ఆండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ మంత్రిత్వ శాఖ మద్దతుతో రెండు రోజుల జాతీయ స్థాయి కార్యక్రమంకు రాష్ట్ర గవర్నర్, రీచర్స్ ఆండ్ ఇన్నోవేషన్ ఇక్రిశాట్ డైరెక్టర్ డాక్టర్ హిమన్షు పాతక్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేదే, శాస్త్రవేత్తలు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ టౌన్ జనవరి 28, ప్రభాతవార్త: ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా మెదక్ మున్సిపల్ కార్యాలయం వద్ద బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు మాత్రమే అనుమతించబడతారని తెలిపారు. అభ్యర్థులు, అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని, గుంపులుగా రావడం, నినాదాలుచేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ గారి వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్ఐలు లింగం, విఠల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల బందోబస్తును పరిశీలిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

నష్టపోయిన పంట చేనును పరిశీలిస్తున్న అధికారులు

'వార్త'కు స్పందన

ధ్వంసమైన పంటను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు

అక్కన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త : అక్కన్నపేట మండలం పంతులు తండాలో అడవి పందుల బెడదతో పంట నష్టం వాటిల్లిందని నిన్న ప్రచురితమైన వార్త కథనానికి అటవీ శాఖ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దేవేందర్‌గౌడ్‌తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి సబీయా గ్రామానికి చేరుకుని రైతు ధారవత్ విజయ్‌కు చెందిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. అడవిపందుల దాడితో పంట నాశనం అయిన తీరును అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. పంట నష్టానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేసి సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపిస్తామని అటవీ అధికారులు తెలిపారు. రైతుకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు భరోసా ఇచ్చారు.

జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు శ్రీనివాస్ ఎంపిక

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త: జాతీయస్థాయి ఢిల్లీలో నిర్వహించే బాడీ బిల్డింగ్ పోటీలకు నర్సాపూర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో శ్రీనివాసు తన ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఆయన జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 17, 18 19వ తేదీల్లో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు శ్రీనివాస్ రాష్ట్రంనుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు ఎంపికైన ఎల్ శ్రీనివాసులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తనను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసిన సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ సెక్రటరీ వంశీధర్ రెడ్డి తదితరులకు ఎల్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

దేవాదుల రిజర్వాయర్ నుంచి నీరు విడుదల

కొమురవెల్లి, జనవరి 28,ప్రభాతవార్త : మండల పరిధిలోని తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి బుధవారం దేవాదుల రిజర్వాయర్ల నుంచి పంపు ద్వారా నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్‌లోకి నీరు చేరడంతో రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండింది. రిజర్వాయర్ నిండడంతో మండలంలోని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీటి విడుదల వలన సాగునీటి అవసరాలు తీరనున్నాయి. రాబోయే వ్యవసాయ సీజన్‌కు ఇది ఎంతో ఉపకరిస్తుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేవాదుల జలాల రాకతో ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి అనుకూల పరిస్థితులు నెలకొన్నాయని అధికారులు తెలిపారు.

తపాస్‌పల్లిలోకి పరవళ్లు తొక్కుతున్న జలాలు

ఏడుపాయల జాతర ఘనంగా నిర్వహించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త : ఏడుపాయల వరదుర్గా మాత జాతర ఎల్లలు దాటేలా ఘనంగా నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్‌రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, పార్కింగ్, విద్యుత్, తాగునీరు బారికేట్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. జాతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లు, చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు ఫాగులాంటివి ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. వివిధ సైన్ బోర్డులు, అంబులెన్స్, మందులు, అంటూ వ్యాధులు రాకుండా చర్యలు, కోవిడ్ 19 కు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రవాణా, బస్సులు, వాహనాలు, గజ ఈతగాళ్లు, అన్ని చోట్ల సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్, వివిధ

మాట్లాడుతున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

స్టాల్స్, పకడ్బందీగా దర్శనానికి క్యూలైన్ ఏర్పాటు, అగ్నిప్రమాదాలనివారణకు అగ్నిమాపక యంత్రాలు, స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల కోసం ప్రత్యేక స్టాల్స్‌లను ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏ వస్తువులైన ఎక్కువ ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, అమ్మే తినుబండారాలలో ఎలాంటి రంగులు కలపకుండాచూడాలని, 18 సంవత్సరాల వయస్సు నిండనివారికి ఎలాంటి మత్తుపదార్థాలు విక్రయించరాదన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఏడుపాయలకు వెళ్లి శనివారం వరకు జాతరకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం

హుస్నాబాద్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త : హుస్నాబాద్‌లో మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణకు అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో నామినేషన్ వేయదలుచుకున్న అభ్యర్థులు నామినేషన్ అప్లికేషన్ పత్రంతో పాటు అవసరమైన ధ్రువపత్రాలు జతచేసి సరిచూసుకోవాల్సి ఉంటుందని ఎన్నికల అధికారులు తెలుపుతున్నారు. హుస్నాబాద్‌లో 20 మున్సిపల్ వార్డులు ఉండగా, 19,227 మంది ఓటర్లు ఉన్నారు. ఈసారి చైర్మన్ అభ్యర్థి స్థానాన్ని ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. మరోవైపు అభ్యర్థులు నో డ్యూస్ సర్టిఫికెట్ల కోసం ఇంటి, నల్లబకాయలు చెల్లిస్తున్నారు. కాగా మొదటి రోజు మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం హుస్నాబాద్ పట్టణంలో నలుగురు (4) నామినేషన్ వేయడం వేయగా అందులో బైరి శ్రీనివాస్ 13వ వార్డు ఇండిపెండెంట్, గోనెల మధుకర్ 12వ వార్డు బిఆర్ఎస్, దండి లక్ష్మి 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ, 13వ వార్డ్ అభ్యర్థిగా ఉప్పుల రాంరెడ్డి బిఎస్‌పి నుండి నామినేషన్లు సమిర్పించినట్లు ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ తెలిపారు.

జహీరాబాద్‌లో మొదటి రోజు 4 నామినేషన్లు

జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం నామినేషన్‌ల స్వీకరణ ప్రారంభంకావడంతో మొదటిరోజు 4 నామినేషన్‌లు ధాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అధికారి జైత్రాం తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమకు సంబంధించిన ఆస్తిపన్ను, ఇతర పన్నులను చెల్లించాల్సి ఉండంటంతో గురువారం, శుక్రవారం పెద్ద మొత్తంలో నామినేషన్లు ధాఖలయ్యే అవకాశాలు కానవస్తున్నాయి.

ఖేడ్‌లో 10 నామినేషన్లు...

నారాయణఖేడ్, జనవరి 28 ప్రభాతవార్త : నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 15 వార్డులకు గాను బుధవారం మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు. మొత్తం పదిహేను వార్డులోగాను కాంగ్రెస్ పార్టీ తరఫున 5, బీఆర్ఎస్ పార్టీ తరఫున 3, బిజెపి తరఫున 1, ఇండిపెండెన్స్ 1 నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ తరఫున 1 వ వార్డ్ రేకల అంజలి,3 వ వార్డ్ స్వప్న అభిషేట్కార్, 9వ వార్డు తరఫున అవసలి జ్యోతి సత్యం నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ తరఫున 1వార్డు మేటి మాధవి, 8 వ వార్డు బి నర్సింలు, 11వ వార్డు చీలపల్లి రుక్మిణి, 13వ వార్డు మహా రుద్రప్ప మారుతి పటేల్, 9వ వార్డు బానపురం రాజు, నామినేషన్ దాఖలు చేశారు బిజెపి తరఫున 1 వ వార్డు పత్రి లలితా రామకృష్ణ, స్వతంత్ర అభ్యర్థిగా సిహెచ్ నికిత నామినేషన్ దాఖలు చేశారని మున్సిపల్ కమిషనర్ జడ్జీవన్ తెలిపారు.

నర్సాపూర్‌లో మూడు నామినేషన్లు...

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రంలో మొదటి రోజు బుధవారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు కమిషనర్ శ్రీరామ్ చరణ్‌రెడ్డి తెలిపారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డుకు రెండు నామినేషన్లు దాఖలు కాగా అందులో ఒకటి ఇండిపెండెంట్, మరొకటి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా ఏడవ వార్డుకు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. మొదటి దటి రోజు కేవలం మూడు నామినేష్‌న్‌లు దాఖలయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణరెడ్డి తెలిపారు.

అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో 18 నామినేషన్లు..

జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త: అందోలు-జోగిపేట మున్సిపాలిటి పరిధిలో మొదటిరోజు బుధవారం 18 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. ఇందులో బిజెపినుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బిఆర్ఎస్ నుంచి నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఎవరూ ఎలాంటి హడావుడి లేకుండా వెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు. కాగా నామినేషన్ల స్వీకరణకు మొత్తం ఏడు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇంటిపన్ను, నల్లా బిల్లులు చెల్లించేందుకు తగిన కౌంటర్లను ఏర్పాటు చేశారు. కాగా నామినేషన్లకు కేవలం రెండురోజులు మాత్రమే మిగిలి ఉండటంతో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు భారీఎత్తున ర్యాలీగా వెళ్లి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

రామాయంపేటలో ఏడు నామినేషన్‌లు...

రామాయంపేట, జనవరి 28, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మొదటిరోజు రామాయంపేటలో బుధవారం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి సాయిబాబా తెలిపారు. అందులో ఐదుగురు అభ్యర్థులు కాంగ్రెస్‌పక్షాన, ఒకరు టిఆర్ఎస్, ఒకరు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఈనెల 30న నామినేషన్ ప్రక్రియ ముగియనుందని ఆయన పేర్కొన్నారు.

లక్ష్మీరంగనాయక స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

చిన్నకోడూరు, జనవరి 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని చందాపూర్ శ్రీలక్ష్మీరంగనాయక స్వామి దేవాలయ నూతన నిర్వహణ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా గోపు హరి బాబు, ప్రధాన కార్యదర్శిగా చేర్యాల మురళి, ఉపాధ్యక్షులుగా కందుకూరి యాదగిరి,కోశాధికారిగా యాల్ల లింగారెడ్డిలు ఎన్నికయ్యారు.

ఫోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్లు జైలుశిక్ష

రూ.2 లక్షల జరిమానా

కొమురవెల్లి, జనవరి 28, ప్రభాతవార్త: మండలపరిధిలోని గురువన్నపేట గ్రామానికి చెందిన దూదేకుల శరిపుద్దీన్(19)కు ఫోక్సో కేసులో 20 ఏళ్ల జైలు

ఆలయనిర్మాణాలకు ఎమ్మెల్యే భారీవిరాళం

రామాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దంపతుల దృశ్యం

పటాన్‌చెరు, జనవరి 28, ప్రభాతవార్త:
పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మరోమారు తన దైవభక్తిని చాటుకున్నారు. ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తూనే ఉన్నారు. తాజాగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎపిఆర్ లగ్జూరియా కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం, శివాలయం దేవాలయాల నిర్మాణానికి రూ.75లక్షలు భారీవిరాళాన్ని ప్రకటించారు. బుధవారం కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్ దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు..

పటాన్‌చెరు నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని లక్ష్యంతో నూతన రిజర్వాయర్లు, పైప్‌లైన్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎపిఆర్ లగ్జూరియా కాలనీలో నూతనంగా నిర్మించిన మంచినీటి పంప్ హౌస్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివస్వాముల శోభాయాత్ర

నారాయణఖేడ్, జనవరి 28, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ పట్టణంలో గురుస్వాములు, శివస్వాముల బుధవారం శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఖేడ్ పట్టణంలోని మంగళపేట్ భవాని ఆలయం నుండి రాజీవ్‌గాంధీ చౌక్, బసవేశ్వర చౌక్, శివాజీ చౌక్ మీదుగా చారిత్రాత్మకమైన కాశీనాథ ఆలయంవరకు శోభాయాత్ర కొనసాగింది. అనంతరం కాశీనాథ్ ఆలయంలో కాశీ విశ్వేశ్వరునికి జలాభిషేకం నిర్వహించి స్వామీజీల ప్రవచనాలు విన్నారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ గురురాజుశర్మ, వెంకటేష్‌పంతులు, నారాయణఖేడ్ నియోజకవర్గ వివిధ మండలాల గురుస్వాములు, శివస్వాములు, కన్నెస్వాములు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ముస్లింల సమస్యలను పరిష్కరించాలి

-తహసీల్దార్‌కు ఆవాస్‌కమిటీ వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఆవాస్ మండలకమిటీ బాధ్యులు

కంది, జనవరి 28, ప్రభాతవార్త:
మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆవాస్ మండలకమిటీ బాధ్యులు బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆవాస్ మండల నాయకులు ఎండి గౌస్ మాట్లాడుతూ విద్య, ఉపాధి, గృహాలు, రేషన్ కార్డులు, మైనారిటీ సంక్షేమ పథకాలు, బస్తీల్లోని డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యార్థుల, షాదీముబారక్ బిల్లులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ముస్లింవిద్యార్థులు సకాలంలో స్కాలర్‌షిప్‌లను అందుకోలేకపోతున్నారన్నారు. ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గౌస్ డిమాండ్‌చేశారు.

ఫిబ్రవరి 12న దేశవాప్త సమ్మెను జయప్రదం చేయాలి

-సిపిఐ మండల నాయకుడు కె.రాజయ్య

కొండాపూర్, జనవరి 28, ప్రభాతవార్త:
ఫిబ్రవరి 12న దేశవాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల నాయకుడు కె.రాజయ్య అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తొలగించాలంటూ బుధవారం ఎంపిడివోకు సమ్మె వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు విజేందర్, వెంకయ్య, సంజీవులు, గ్రామపంచాయతీ కార్మికులు రవి, ఆంజనేయులు, రాజు, యాదయ్య, సుధాకర్, సంతోష, లక్ష్మి, వైష్ణవి, లాక్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం యూరియా విక్రయించాలి

-జిల్లా వ్యవసాయాధికారి దేవకుమార్

పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త:
నిబంధనలకనుగుణంగా యూరియా విక్రయాలుజరపాలని జిల్లా వ్యవసాయాధికారి దేవకుమార్ ఆదేశించారు. బుధవారం కొత్తపల్లి రైతు సేవా సహకారసంఘంలో అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో యూరియా కొరత లేదన్నారు. ఇప్పటివరకు 1752 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మరో 432 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజుల్లో వస్తుందని తెలిపారు. రైతులు ఆందోళనకు గురికావద్దని సూచించారు. జనవరి 26 వరకు యాసంగి వంటకు 5385 మెట్రిక్ టన్నుల యూరియా వంపిణీ చేశామన్నారు. ప్రతి రోజు జిల్లాకు 300 నుండి 400 మెట్రిక్ టన్నుల యూరియా పంపుతున్నామని చెప్పారు. సొసైటీ సిబ్బంది, ఇపోస్ మిషన్ ద్వారా, రైతుల అవసరం మేరకు, ఎమ్మార్పీ రేటుకు యూరియా విక్రయించాలని సూచించారు. సమావేశంలో డిసిఓ, సొసైటీ పర్సన్ ఇంచార్జి ఎల్.శంకర్, ఎడిఓ విజయలక్ష్మి, ఏఓ శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి మల్లప్ప, వెంకట క్రిష్ణ, సీఇఓ శ్రీనివాస్‌రావు, యాదగిరి, పోచరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల ఈవోగా వీరేశం

పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త:
తెలంగాణలోనే ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల వనదుర్గామాత ఆలయ ఈవోగా వీరేశంను నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు వీరేశం బుధవారం ఏడుపాయల ఈవోగా పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరేశం ఇప్పటివరకు రంగారెడ్డి జిల్లాలో పనిచేశారు. అయితే ఇప్పటివరకు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ఏడుపాయల ఇన్చార్జి ఈవోగా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే.

నేడు సిఎం కప్ టోర్నమెంట్

పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన పాపన్నపేటలో రెండు రోజులపాటు సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు పిడి రమేష్ వెల్లడించారు. మొదటి రోజు ఖో-ఖో వాలీబాల్, రెండవ రోజు కబడ్డీ నిర్వహిస్తామన్నారు. మిగతా వివరాలకు పిడి రమేష్‌ను 9010735121 నెంబర్‌లో సంప్రతించాలని ఆయన సూచించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

పెద్దశంకరంపేట, జనవరి 28, ప్రభాతవార్త:
జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దశంకరంపేట ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్, బోధన్ లయన్స్ క్లబ్ తో బుధవారం మండల పరిధిలోని కోలపల్లి టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈసందర్భంగా ఆర్ఇ రెహమాన్‌ఖాన్ మాట్లాడుతూ వాహనాలు సురక్షితంగా నడపడానికి బాధ్యతాయుతమైన రహదారి ప్రయాణంలో కంటిదృష్టి కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రమాదాలను నివారించడంలో స్పష్టమైన కంటిదృష్టి ప్రాముఖ్యతను వివరించారు. రహదారి భద్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిపిఎల్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, ఐఎంఎస్ మేనేజర్ కాజా మొయినుద్దీన్, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, ఎఎస్సై సంగమేశ్వర్, బోధన్ లైన్స్ క్లబ్ క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గుమ్మడిదలలో వేడెక్కిన మున్సిపల్ రాజకీయాలు..

-గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎవరిది పైచేయి..?
-బిఆర్ఎస్, కాంగ్రెస్ పోరుకు రంగం సిద్ధం !
-నోటిఫికేషన్ వచ్చేసింది.. కానీ ఖరారు కాని అభ్యర్థులు
-బిఆర్ఎస్‌లో ఆశావహుల గుంపు.. కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగ

గుమ్మడిదల, జనవరి 28, ప్రభాతవార్త:
ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో గుమ్మడిదల మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలసందడి మొదలవ్వగా.. గుమ్మడిదలలో మాత్రం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనా, ప్రధానపార్టీల్లో అభ్యర్థులఖరారు మాత్రం ఇంకా తేలని పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్‌లో ఆశావహులపోటీ, అధిష్ఠానానికి తలనొప్పి. గుమ్మడిదల మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు పటిష్టమైన క్యాడర్ ఉండటంతో ఈసారి టికెట్ల కోసం ఆశావహులపోటీ తీవ్రంగా ఉంది. ప్రతివార్డులో ఇద్దరు-ముగ్గురు నేతలు టికెట్ ఆశిస్తూ పార్టీ అధిష్ఠానానికి దరఖాస్తులు చేసుకున్నారు. గతంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు ఒకవైపు, ఇటీవలి కాలంలో రాజకీయంగా బలమైన నాయకులు మరోవైపు ఉండటంతో ఎవరికి టికెట్ దక్కుతుందన్నది ఆసక్తికరంగామారింది. అయితే ఆశావహుల మధ్య పోటీ ఎక్కువ కావడంతో రెబల్ భయాలు కూడా లేకపోలేదని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

కాంగ్రెస్‌లో కలవరం.. అభ్యర్థుల ఎంపికే సవాల్..

ఇక కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గుమ్మడిదల మున్సిపాలిటీలో పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ అభ్యర్థుల ఎంపికలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కష్టకాలంలో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకుకాకుండా, ఆర్థికంగా బలమైన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కొందరు సీనియర్‌నాయకులు బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ఇంకా పలువురు టికెట్ రాకపోతే ఏం చేయాలి? అన్న దిశగా ఆలోచనలు చేస్తున్నారన్న ప్రచారం కూడా సాగుతోంది. గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎవరిది పైచేయి? మొత్తం వార్డుల్లో అభ్యర్థుల ఖరారు ఆలస్యం కావడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో వెనుకబడుతోంది. ఇదే సమయంలో బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం గడపగడపకు వెళ్లి ప్రచారం ప్రారంభించారు. ఈ పరిస్థితుల్లో గుమ్మడిదల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగుతుందా..? లేక కాంగ్రెస్ చివరి నిమిషంలో పుంజుకుంటుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది.

మొత్తానికి గుమ్మడిదల మున్సిపాలిటీలో బిఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలమధ్య రాజకీయ సమరం రోజు రోజుకూ ఉత్కంఠను పెంచుతోంది. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కావడంతో మిగిలిన రోజుల్లో పార్టీలు ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తాయో.. ఎవరు గెలుపుగుర్రం ఎక్కుతారో చూడాలి. ముఖ్యంగా ప్రధానపార్టీల మధ్య మూడవ పార్టీకి చాప కింద నీరులా బలం చేకూరుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

పేట మున్సిపాలిటీలో మొదలైన నామినేషన్ల పర్వం

సదాశివపేట, జనవరి 28, ప్రభాతవార్త:
ఎన్నికల ప్రకటన వెలువడిన మరుసటి రోజే నామినేషన్ల పర్వం మొదలు కావడంతో పోటీచేసే అభ్యర్థులు తర్జనభర్జన పడుతున్నారు. నిబంధనల ప్రకారం పోటీచేసే అభ్యర్థులు వారి పన్ను బకాయిలు కాని, అవసరమైన సర్టిఫికెట్లు కాని లేకపోవడంతో అవి పొందడానికి చాలామంది అభ్యర్థులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. మొదటిరోజు నామినేషన్లు మందకొడిగా సాగినాయి. ప్రధాన పార్టీలు వారి అభ్యర్థులను ఇంకా ప్రకటించకపోవడంతో ఎలాగైనా సరే అని కొందరు ఆశావహులు నామినేషన్లు వేస్తున్నారు. మొదటి రోజున ప్రధానోపార్టీలైన కాంగ్రెస్‌పార్టీ నుండి ఏడుగురు నామినేషన్లు దాఖలు చేయగా టిఆర్ఎస్‌పార్టీ నుండి నలుగురు, బిజెపి నుండి ఇద్దరు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒకరు నామినేషన్ దాఖలుచేశారు. ఒకటో వార్డు, 6, 10, 22వ వార్డుల నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, 7,10,14,16,20,22,23 వార్డుల నుండి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే బిజెపి నుండి 11, 24వ వార్డులు, ఇండిపెండెంట్ అభ్యర్థి 26వ వార్డులో నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి శివాజీ తెలిపారు.

ప్రజలకు కాంగ్రెస్, బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

-ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి



కండువాలు కప్పుతున్న ఎమ్మెల్సీ, అధ్యక్షురాలు

రామచంద్రాపురం, జనవరి 28, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బిజెపిలో చేరుతున్నారని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరిలు పేర్కొన్నారు. బుధవారం రామచంద్రాపురం లోని తన నివాసంలో జిన్నారం మున్సిపాలిటీకి చెందిన పలువురు బిజెపిలో చేరగా పార్టీ కండువాలు కప్పి అంజిరెడ్డి పార్టీలోకి స్వాగతంపలికారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో ఆశావహుల మధ్య పోటాపోటీ

నారాయణఖేడ్, జనవరి 28, ప్రభాతవార్త:
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ 15 వార్డులకుగాను పలు వార్డులో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల్లో ఎక్కువమంది పోటీకి సిద్ధమవుతున్నారు. ఒక్కొక్కపార్టీ నుండి ముగ్గురు నలుగురు తాము బరిలో ఉంటామని చెప్తుండడం, ఇంకొన్ని వార్డుల్లో అభ్యర్థుల కొరత ఉండటంతో పార్టీశ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. అంతేగాక బిజెపి సైతం తాము ప్రతివాటిలో పోటీ చేస్తామని సిద్ధమవుతున్నారు. మునిసిపల్ నగారా మోగడంతో తామే పోటీలో ఉంటామని అభ్యర్థులు ఎవరికివారు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. తొలుత నామినేషన్ వేసి ఆ తర్వాత బీఫామ్ కోసం ప్రయత్నాలు చేద్దామని అభ్యర్థులు అన్నిపత్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. కాంగ్రెస్‌లో ఆశావహులు ఎక్కువ ఉండడంతో ఏవార్డులో ఎవరు పార్టీ అభ్యర్థి అనేది నామినేషన్ ఉపసంహరణతోనే తేలనుంది. దీంతో కొంతమంది కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్ వేసి ఆపై చివరివరకు బీఫాం కోసం ప్రయత్నాలుచేయాలని ఆలోచనతో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అయితే బిఆర్ఎస్ పార్టీలో కొందరు లేనివాళ్ళు నామినేషన్ మొదటిరోజు దాఖలు చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌పార్టీ సర్వే చేయించినట్లు, ఈసర్వేల ప్రకారమే అంగ, ఆర్థిక, జనబలం ఉన్నవారికి ఇచ్చినట్లు సమాచారం. పలు వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి కూడా ఇలానే ఉంది. దీంతో బలం ఉంటుందనుకునేవారిని బరిలోకిదింపేలా సిద్ధమవుతుంది. ఆశావహులు ఎక్కువమంది నామినేషన్‌వేస్తే వీరిలో పార్టీ అభ్యర్థులను తేల్చడం, మిగతావారిని బుజ్జగించి ఉపసంహరింపచేయడం కత్తిమీదసాములా మారే అవకాశం ఉంది. సమయం తక్కువ ఉన్నందున కాంగ్రెస్‌లో పెద్దలు బుజ్జయింపుల పర్వాలు మొదలుపెట్టారు. ఏది ఏమైనప్పటికీ నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా మారడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బిటి రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్ తోలితే సీజ్ చేస్తాం

-ఎస్ఐ రవిగౌడ్

కల్హేర్, జనవరి 28, ప్రభాతవార్త:
మండలంలోని ఆయాగ్రామాల్లో బిటిరోడ్లపై కేజీవీల్స్ కల్గిన ట్రాక్టర్‌ను తోలితే వాహనాన్ని సీజ్‌చేసి కేసులు నమోదుచేస్తామని ఎస్ఐ రవిగౌడ్ హెచ్చరించారు. బిటి రోడ్డుపై కేజీవీల్స్‌ట్రాక్టర్ తోలితే రోడ్డు దెబ్బతింటుందని, ఫలితంగా ప్రయాణం ప్రాణసంకటంగా మారుతుందని ఎస్ఐ గుర్తుచేశారు.

బడుగువర్గాలకు నిజమైన రాజకీయ అధికారం బ్లూ ఇండియా పార్టీ నుంచే

-మధు భూంపల్లి, అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి

దుబ్బాక, జనవరి 28, ప్రభాతవార్త:
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులకు పార్టీ బీ-ఫారం ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని బ్లూ ఇండియా పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి, అధికార ప్రతినిధి మధు భూంపల్లి తెలిపారు. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ తదితర ప్రధాన రాజకీయపార్టీల్లో పనిచేసి కూడా టికెట్లు దక్కకుండా అన్యాయానికి గురైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మహిళలకు బ్లూ ఇండియా పార్టీ గౌరవప్రదమైన రాజకీయ అవకాశం కల్పిస్తుంది. అలాంటి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చి, వారిని గెలిపించడానికి మా పార్టీ పూర్తిస్థాయిలో కృషి చేస్తుంది. సామాజిక న్యాయం, రాజకీయ అధికరణ, సమాన ప్రతినిధిత్వం అనే మూలసూత్రాలతో ఈ ప్రకటనను జారీ చేస్తున్నామని మధు భూంపల్లి తెలిపారు.

విద్యార్థుల సామర్థ్యాల సాధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

-మండల విద్యాధికారి ఎన్.శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శంకర్

సదాశివపేట, జనవరి 28, ప్రభాతవార్త:
బుధవారం సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఎఎంఎస్ హైస్కూల్‌లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఎంఈవో మాట్లాడుతూ కాంప్లెక్స్ మీటింగ్స్ ప్రధానంగా మూడు అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో తరగతివారీగా ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఎల్ఎస్ మాక్ టెస్ట్, గురుకుల ఎంట్రన్స్ టెస్ట్‌పై ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్), ముఖ్య అంశాలలో ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక సంఖ్యాశాస్త్రాలపై పిల్లలందరూ నైపుణ్యాలను సాధించేలా చూడటం, భవిష్యత్తులో నేర్చుకోవడానికి ఇది పునాదిగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్యానల్ ఇన్‌స్పెక్షన్ నోడల్ ఆఫీసర్ సురేష్, జిల్లా ప్యానల్ ఇన్‌స్పెక్షన్ సభ్యుడు వల్లభ జోషి, ఎమ్మార్పీలు పద్మ, సురేష్, మహేష్, పాఠశాలల హెచ్ఎంలు, టీచర్స్, సిఆర్పీలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.

బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటాం

-బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సాయికుమార్

కొండాపూర్, జనవరి 28, ప్రభాతవార్త:
బిజెపి కార్యకర్తలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని, పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఆపదలో ఉన్నా తమవంతు సహాయసహకారాలు అందిస్తూ ముందుకు సాగుతామని బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఆకుల సాయికుమార్ తెలిపారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ కుటుంబానికి సైదాపూర్‌కు చెందిన బిజెపి నేత ప్రశాంత్‌ముదిరాజు తనవంతు ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌ముదిరాజుతో కలిసి ఆకుల సాయికుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

రసాయనశాస్త్రంలో భవానికి పిహెచ్‌డి

పటాన్‌చెరు, జనవరి 28, ప్రభాతవార్త:
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయనశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్‌డి భవాని డాక్టరేట్‌కు అర్హత సాధించారు. గాడోలియనం డోప్ చేయబడిన నికెల్ ఫెరైట్ నానోపార్టికల్స్ లక్షణాలపై భస్మీకరణ ఉష్ణోగ్రత, కూర్పు ప్రభావంపై ఆమె అధ్యయనంచేసి, సిద్ధాంతవ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.పూర్ణచంద్రరావు బుధవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ భవానీ సిద్ధాంత వ్యాసం పిహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్‌రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టరు గౌసియాబేగం, పలువిభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు డాక్టర్ బి.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.

మంత్రులు పొంగులేటి, వివేక్‌లకు స్వాగతం..

-నీలం మధు ముదిరాజ్



మంత్రులకు స్వాగతం పలుకుతున్న నీల మధు

పటాన్‌చెరు, జనవరి 28, ప్రభాతవార్త:
పటాన్‌చెరు సమీపంలోని కర్ధనూర్‌లో నూతనంగా నిర్మించతలపెట్టిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. మార్గమధ్యంలో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మంత్రులిద్దరికి మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఘనస్వాగతం పలికారు. ఇద్దరికీ పూల బొకేలు అందించి, శాలువాలు కప్పి సత్కరించారు.

పటాన్‌చెరుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయడంతోపాటు కర్ధనూర్‌లో స్థలం కేటాయింపుచేసి భవన నిర్మాణం పనులు మొదలు పెడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ భారం తగ్గడంతో పాటు సమయం, రవాణా ఖర్చులు కలిసి వస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల పక్షాన నీలం మధు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 28, ప్రభాతవార్త:
సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు మొదటి రోజు బుధవారం 15 నామినేషన్లు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బిజెపి 1, సంగారెడ్డి 13, బిఆర్ఎస్ 9, బిఎస్పీ 1, స్వతంత్రులు ఒకరు నామినేషన్ వేశారని కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. నామినేషన్ స్వీకరిస్తున్న తీరును పరిశీలించి, అర్వోలకు పలు సూచనలు చేశారు.

మెదక్ మున్సిపల్‌లో 12 నామినేషన్స్ దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థులు

మెదక్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:
మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో ఎన్నికల ప్రధాన ప్రక్రియలో భాగంగా బుధవారం నామినేషన్స్ ప్రక్రియ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రక్రియలో మొదటి రోజు మెదక్ మున్సిపల్ పరిధిలో 12 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున 5, బిఆర్ఎస్ పార్టీ తరపున 5, బిజెపి పార్టీ తరపున ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

నోడ్యూ కోసం బారులు...

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు మున్సిపల్‌కు సంబంధించి ఎలాంటి టాక్స్‌లు డ్యూ ఉండకూడదు అనే నిబంధనలతో నోడ్యూ సర్టిఫికెట్స్ కోసం అభ్యర్థులు బారులుతీరారు. తమతోపాటు వారిని బలపరిచేవారి టాక్స్‌లు సైతం అభ్యర్థులు క్లియర్ చేయాల్సివచ్చింది. దీంతో మున్సిపల్‌కు పెద్ద ఎత్తున ఆదాయం చేకూరింది.

ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ రిజిస్ట్రార్ సంగీత

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 28, ప్రభాతవార్త:
సంగారెడ్డి

మున్సిపల్ ఎన్నికల్లో మొదటి విడతను ప్రకటిస్తున్న బిఆర్ఎస్ నేతలు

మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే బిఆర్ఎస్ అభ్యర్థులు

దుబ్బాక, జనవరి 28, ప్రభాతవార్త : దుబ్బాక మున్సిపల్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న గుండు భూపేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థులు 9 మందిని బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వార్డులలో పార్టీ జెండా ఎగిరే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. పార్టీ బీ ఫామ్ అందించినందుకు అభ్యర్థులు ముందుగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మనోహర్‌రావు, సోలిపేట సతీష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితభూమిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, చెక్కపల్లి (బండి) రాజు, పడాల నరేష్, హరిబాబు యాదగిరి, పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా పద్మఆంజనేయులు

సర్పంచ్ ఫోరం మండల కార్యవర్గం

కొమురవెల్లి, జనవరి 28, ప్రభాతవార్త : సర్పంచ్‌ల ఫోరం మండల కార్యవర్గాని బుధవారం ఎన్నుకున్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా కొమురవెల్లి గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మఆంజనేయులును సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పుట్ట కనకరాజు, ఉపాధ్యక్షులుగా బొచ్చు రాజుయాదవ్,కోశాధికారిగా దాసరి పరుశరాములు, కార్యదర్శిగా పచ్చిమట్ల అనూషలను ఎన్నుకున్నారు. సభ్యులుగా అక్కెనపల్లి రాజలక్ష్మీ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులను సర్పంచ్‌లు అభినందించారు.

సాగునీరు విడుదల చేయాలి

సాగు నీటిని విడుదల చేయలని ఎస్ఈకి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త: తపస్‌పల్లి దేవాదుల రిజర్వాయర్ నుండి కొండపాక మండలంలోని గ్రామాలకు సాగునీరు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగరావు అధ్వర్యంలో బుధవారం నీటిపారుదల శాఖ ఎస్ఈని చేర్యాలలో కలిసి వినతిపత్రం అందించారు. దీనికి ఎస్ఈ స్పందించి ఫిబ్రవరి 1వ తేదీన సాగునీరు విడుదల చేయిస్తానని చెప్పినట్లు లింగారావు తెలిపారు.సాగునీరు విడుదల చేస్తే మండలంలోని చెరువులు, కుంటలు నిండి పంటలకు ఎంతో మేలు జరుగుతుందని, రైతులకు సాగునీటి కోసం ఇబ్బందులు తప్పుతాయన్నారు. కార్యక్రమంలో బైరు ప్రవీణ్‌రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కొయ్యడ వెంకటేశం, మంచాల కనకరాములు, రామకృష్ణరెడ్డి, బైరు ప్రతాప్‌రెడ్డి, యాదయ్య, బుద్ధి రమేష్, సిద్దులు, కనకయ్య, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న అదనపు ఎస్పి

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన మహేందర్

మెదక్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:

అక్కన్నపేట గ్రామ శివారు లోని ఫారెస్ట్ పార్క్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్వా పూర్ గ్రామం నుంచి పాతూర్ సంతకు వెళ్తున్న ఆటో అదుపు తప్పి ట్రాక్టర్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. మరికొందరు తీవ్రంగా గాయాలపాలయ్యారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. అదే సమయంలో రామాయం పేట వెళ్తున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రమాదాన్ని గమ నించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను వెంటనే అంబులెన్సులో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడే ఉండి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి వాహనాల రాకపోకలను సజావుగా నిర్వ హించారు. అదనపు ఎస్పీ చూపిన మానవత్వం, సేవాభావం అక్కడున్న ప్రజలను ఆకట్టుకుంది.

చిన్నకోడూరు ఎస్ఐగా చంద్రమోహన్

చిన్నకోడూరు, జనవరి 28, ప్రభాతవార్త : చిన్నకోడూరు ఎస్ఐగా చంద్రమోహన్ బుధవారం పోలీసుస్టేషన్‌లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ సైఫ్ అలీ సిద్దిపేట పోలీసు కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లారు. సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో పనిచేసిన చంద్రమోహన్ బదిలీపై చిన్నకోడూరు ఎస్ఐగా వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ట్రాఫిక్స్ రూల్స్ అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు, యువకులు సహకరించాలన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త : చత్రపతి వీర శివాజీ మహరాజ్ చరిత్రను భావితరాలకు అందించడానికి విగ్రహ ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందని అరే క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు మానెం భూపతిరావు అన్నారు. బుధవారం కొండపాక మండల పరిధిలోని అరెపల్లి చౌరస్తావద్ద రాజీవ్ రహదారిపై ఉమ్మడివెలికట్ట అరెకుల సంఘం అధ్వర్యంలో సర్పంచ్ బూర్గుల మనస సురేందర్‌రావుతో కలిసి చత్రపతి వీర శివాజీ విగ్రహ ఏర్పాటుకు అయన భూమి పూజ చేసి మాట్లాడారు. భావితరాలకు మన చరిత్రను అందించి వారిని సన్మార్గంలో నడిపించే బాధ్యత మనపైనే ఉందన్నారు. గ్రామ పంచాయతి పరిధిలో సుమారు 150 అరె క్షత్రియ కుటుంబాలు నివాసం ఉంటున్నట్లున అయన తెలిపారు. అందరు ఒకతాటిపై కలిసికట్టుగా ఉండడానికి విగ్రహ ఏర్పాటు ఒక మంచి వేదిక మారుతుందని అయన సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే శివాజీ జయంతి రోజు విగ్రహ అవిష్కరణ చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో అరె క్షత్రియ సంఘం మండల అధ్యక్షుడు బూర్గుల సురేందర్‌రావు, గ్రామ అధ్యక్షుడు ఇంగాల ముత్యం, కొండ్ర శ్రీనివాస్‌రావు, రవీందర్‌రావు, సావిలి బాబురావు, పురుషోత్తంరావు, నరేందర్‌రావు, నాల్గం మాదవరావు, ఇంగాల అనిల్ కుమార్, కొండ్ర వెంకటేశ్వర్లు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చత్రపతి శీవాజీ విగ్రహానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

చేర్యాల, జనవరి 28, ప్రభాతవార్త : ఎన్నికల నియమావళిని పకడ్బందీగా నిర్వహించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. బుధవారం చేర్యాలలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ నామినేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్ నామినేషన్ సెంటర్ చుట్టూ 144 సెక్షన్ అమలుతోపాటు నామిని అభ్యర్థితోపాటు ఇద్దరిని మాత్రమే సెంటర్‌లోకి అనుమతించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. నామిని అభ్యర్థి సెంటర్‌లోకి వచ్చిన సమయం నుంచి నామినేషన్ వేసి బయటకు వెళ్లే సమయాన్ని నోట్ చేసుకుని మొత్తంప్రక్రియను వీడియో తీయించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. నామినేషన్‌లు వేసే సెంటర్‌లలో ఫోన్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని అన్ని సెంటర్‌లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నమన్నారు.

నామినేషన్లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మష్రత్ ఖానం చేర్యాలలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంటర్‌లో అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్ప్‌డెస్క్, రిటర్నింగ్ అధికారుల పనితీరును పరిశీలించారు. జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులకు 9014192463ని సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

నామినేషన్ దాఖలు మొదటి రోజు బుధవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన 5 నామినేషన్‌లు దాఖాలైనట్లు అధికారులు తెలిపారు. 1వ వార్డు నుంచి అవుచేర్ల నాగమణి, 2వ వార్డు నుంచి కమలాపురం గీతాంజలి, 4వ వార్డున నుంచి నిమ్మ సుప్రజా, 10వ వార్డు నుంచి మేడిశే ఉమా, 12వ వార్డు నుంచి శివగారి బబితాలు నామినేషన్‌లు వేశారు.

మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించాలి

ఎమ్మెల్యే సునీతరెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త:

నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి విజయం సాధించి చైర్మన్ పదవి కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే సునీతరెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి అన్నారు.బుధవారం నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సాపూర్‌లో టిఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉందని, ఎమ్మెల్యే ఎన్నికల్లో సునీతరెడ్డి విజయం సాధించిందని గుర్తు చేశారు. అదేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో అన్ని కౌన్సిలర్ స్థానాలను దక్కించుకోవాలన్నారు. కౌన్సిలర్‌గా ఏ అభ్యర్థి నిలబడిన కలిసికట్టుగాఉండి విజయం కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల ప్రజాపాలనలో నర్సాపూర్ మున్సిపల్‌కు చేసిన అభివృద్ధి ఏమి లేదని చెప్పారు. ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వారు సూచించారు. టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ఎంతో అభివృద్ధి ఎంతో జరుగుతుందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, పట్టణ అధ్యక్షుడు పంబళ్ల బిక్షపతి, నాయకులు సింగయ్యపల్లి గోపి, సత్యంగౌడ్, రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్‌గుప్తా, నాగరాజుగౌడ్ ఆంజనేయులుగౌడ్, తొంట వినయ్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

మున్సిపాల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

దుబ్బాక, జనవరి 28, ప్రభాతవార్త : దుబ్బాకలో నామినేషన్ ప్రక్రియను సిద్దిపేట జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతారణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా అన్నిరకాల చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. బుధవారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 రోజుల పాటు నామినేషన్ స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పటిష్ట బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అనంతరం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న బోజన ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖి చేశారు. విద్యార్థులకు నాసిరకం మధ్యాన భోజనం అందిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. భోజనం నాణ్యత మెరుగుపరచాలని విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, చదువు విషయంలో రాజీపడవద్దని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను సూచించారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

దుబ్బాక, జనవరి 28, ప్రభాతవార్త : రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమనీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపల్ లచ్చపేట వార్డుకు చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీయోద్దీన్ బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరారు.మున్సిపల్ ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్‌రావు, గన్నె భూంరెడ్డి, కురపాటి బంగరయ్య, భాగ్యలక్ష్మి, ఆస యాదగిరి, ఆస స్వామి, ప్రభాకర్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుతున్న దృశ్యం

మొక్కలు నాటుతున్న మెరిగియన్ పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

సిద్దిపేట అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహనపెంపొందించాలనే లక్ష్యంతో బుధవారం జిల్లా కేంద్రంలోని మెరిడియన్ పాఠశాలలో ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, చెత్త వర్గీకరణ(డ్రైఅండ్ వెట్ వేస్ట్),నీటి సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు స్వచ్ఛతపై ప్రమాణంచేసి పర్యావరణాన్ని కాపాడటంలో తమవంతు బాధ్యత తీసుకుంటామని తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజవెంకట రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. చిన్నతనంలో మంచి అలవాట్లు అలవర్చుకొని భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదుగాలన్నారు. ఈకో క్లబ్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై పోస్టర్లు, నినాదాలు ప్రదర్శించి అందరినీ అకట్టుకున్నారు. ర్యాలీ తీసి ఒక మొక్క అనే సందేశంతో ప్రతి విద్యార్థి ఒక మొక్కను సంరక్షించాలనే ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : సర్పంచ్

కొమురవెల్లి, జనవరి 28, ప్రభాతవార్త: మండలపరిధిలోని మర్రిముచ్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ జంగని రవి బుధవారం ప్రహరీగోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి ప్రాధాన్యతనిస్తూ, విద్యకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బద్దిపడగ రఘుపతిరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తురాయి సంగీత, నవీన్, మాజీ సర్పంచ్ పుల్లం బిక్షపతిగౌడ్, వార్డు సభ్యులు రాజు, నవీన్, శ్రీనివాస్, గ్రామస్తులు వంగ రఘుపతిరెడ్డి, వంగ గాల్‌రెడ్డి, రాజిరెడ్డి,బాపురెడ్డి, శివారెడ్డి, తలారి నర్సింలు, రంగు ఐలెన్‌గౌడ్, శిఖ బాలయ్యగౌడ్, మంత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న మర్రిముచ్చాల గ్రామ సర్పంచ్ జంగని రవి తదితరులు

విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసేవరకు పోరాడదాం

ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, జనవరి 28, ప్రభాతవార్త: కేంద్రంలోని మోడీ సర్కార్ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంతో పాటు నిధుల కోత విధించిందని ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బెజ్జంకిలో ఎమ్మెల్యే సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఉపాధి హామీ కార్మికులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల ఉపాధి హక్కును మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును, చట్టాన్ని మార్చకూడదని ఉపాధి హామీ కూలీలో తీర్మానం చేయించినట్లు తెలిపారు. వీబీ జీ రాం జీ చట్టానికి, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంచేసి పేదలకు రైతులకు ఉపమోగంలేని వీబీ జీ రాం జీ చట్టాన్ని రూపొందించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పేదలు ఉపాధి లేక ఆకలితో అలమటించకూడదని ప్రతి కుటుంబానికి వంద రోజుల పని దినాలను కల్పించి ఆర్థిక భరోసా కల్పించిందని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇళ్లు, భూమిలేని పేదలకు భూపంపిణీ కార్యక్రమం, ఉపాధిలేని యువకులకు ఉద్యోగాలతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. వీబీ జీ రాం జీ చట్టాన్ని రద్దు చేసే వరకు అందరం కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధి కూలీలలో వీబీ జీ రాం జీ చట్టాన్ని రద్దుచేయాలని సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధి హామీ కూలీలు శ్రీనివాస్, రెహ్మాత్‌హుస్సేన్, ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, చిలువేరి శ్రీనివాస్‌రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్,జెల్ల ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, రావుల నర్సయ్య, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, పోచయ్య, ఐలయ్య, సంతోష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

గండి పడిన కాలువ

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే దుబ్బాక ప్రధాన కాలువకు గండి

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి

తొగుట, జనవరి 28, ప్రభాతవార్త : ప్రజాపాలన పేర అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై అడుగడుగునా నిర్లక్ష్యం వహిస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. మంగళవారం రాత్రి మల్లన్నసాగర్ నుంచి దుబ్బాక ప్రధాన కాలువకు నీళ్లు విడువగా కొన్ని గంటల్లోనే మండలంలోని ఎల్లారెడినడపేట, పెద్దమాసాన్‌పల్లి శివారులో కాలువకు గండిపడడంతో ప్రజాప్రతినిధులు, రైతులతోకలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఏటా కాలువలో ఉన్న తుంగను,పూడికను తొలగించి నీళ్లు విడుదల చేసేవారని రేండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తుంగతోపాటు పూడిక నిండిపోయిందన్నారు. రాత్రి సమయంలో ఎక్కువ మోతాదులో నీళ్లు విడుదలచేయడం తుంగమూలంగా నీళ్లు ముందుకు వెళ్లక కాలువ మీది నుంచి నీళ్లు పొర్లడంతో గండిపడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల కనీస చిత్తశుద్ధి లేదని కేవలం రాజకీయాలకే ప్రాధాన్యతనిస్తుందన్నారు. కెసిఆర్ హయాంలో ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. పెద్దమాసాన్‌పల్లి గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెల్పుల స్వామి, నాయకులు నందారం వెంకటేశంగౌడ్,మధుసుధాన్‌రెడ్డి, భాస్కర్,బోయిని రాములు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని కాపాడుదాం.. ప్రతిజ్ఞ

మదర్ ట్రీకి పూజలు చేస్తున్న దృశ్యం

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త: నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం లైఫ్ సైన్సెస్ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో మదర్ ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె హుస్సేన్ కళాశాల ప్రాంగణంలోని చాలా కాలపు పురాతన వేప చెట్టును మదర్ ట్రీగా ప్రకటించారు. మదర్ ట్రీకి అధ్యాపకులు, వలంటీర్లు విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చెట్లను రక్షించి పచ్చదనాన్ని కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే హుస్సేన్ మాట్లాడుతూ వేప చెట్లు కేవలం పర్యావరణ పరిరక్షణకే కాకుండా మానవుల ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు ప్రతి ఒక్కరూ చెట్లును తల్లి సమానంగా భావించి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మార్గ నిర్దేశం చేసిన సి సి ఈ,సి జి ఆర్ సంస్థలకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌కుమార్, శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ రమేష్, ఆరిఫ్, మహేందర్ రెడ్డి, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

మెదక్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నితిన్‌కాబ్ర ఎండిడియం ఆధ్వర్యంలో బుధవారం షీటీమ్ బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ ర్యాగింగ్ దేశంలో ఒక నేరం, దీనిని సుప్రీంకోర్టు నిషేధించిందన్నారు. ప్రతి ఒక్కరు ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఇలాంటివి జరిగినప్పుడు ఎలా స్పందించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా విద్యార్థినులు, మహిళలు అభద్రత బావానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీటీంకి ఫిర్యాదుచేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యా సంస్థల్లో ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు, పనిచేసే ప్రదేశాల్లో అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712657963, టోల్‌ఫ్రీ జాతీయ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ నంబర్ 18001805522కు కాల్ చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నితిన్ కాబ్ర.ఎండి.డియం. షిటీం సభ్యులు ఎన్.వెంకటయ్య, ఏఎస్ఐ, శంకర్, విజయ్, ప్రమీల, విజయ రాణి విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త: పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్పస్వామి దేవాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే సునీతరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యే సునీతరెడ్డి అయ్యప్పస్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతరెడ్డితో పాటు నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రవాణ సౌకర్యం కల్పించిన సర్పంచ్

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త: కాగజ్ మద్దూర్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సౌకర్యం కోసం కాగజ్ మద్దూర్ గ్రామ సర్పంచ్ విజయ శివకుమార్ టెంపో ట్రావెల్‌ను ఏర్పాటు చేశారు. దీంతో కొండాపూర్ నుండి కాగజ్ మద్దూర్‌కు పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అదేవి

తహసీల్దార్ కిష్టయ్యను సన్మానించిన నాయకులు



తహసీల్దార్ కిష్టయ్యను సన్మానిస్తున్న నాయకులు

చౌటకూరు, జనవరి 28, ప్రభాతవార్త:
జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికైన తహసీల్దార్ నామాల కిష్టయ్యను బుధవారం కాంగ్రెస్ నాయకులు రెవిన్యూ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సుల్తాన్‌పూర్ మాజీఎంపిటిసిసభ్యులు, కాంగ్రెస్‌నాయకులు కలాలి ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చక్రియాల శ్రీలక్ష్మీఅనంతపద్మనాభస్వామి ఆలయకమిటీ చైర్మన్ భానూరి లక్ష్మయ్య, కోర్పోలు మాజీసర్పంచి నాగులపల్లి శ్రీహరి, నలగండ్ల వెంకట్‌రెడ్డిలు తహసీల్దార్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నందుకే నామాల కిష్టయ్యను ఉత్తమ తహసీల్దార్‌గా గుర్తించి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలాజగ్గారెడ్డిలు సన్మానించి ప్రశంసాపత్రం అందచేసినట్లు కాంగ్రెస్ నాయకులు గుర్తుచేశారు.

చౌటకూరులో ఉపాధిహామీ పనులు

ఉపాధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచి పార్కల రాంరెడ్డి

చౌటకూరు, జనవరి 28, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన చౌటకూరులో బుధవారం గ్రామ సర్పంచి పార్కల రాంరెడ్డి ఉపాధిహామీ పనులను ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి నాయినిచెరువు వరకు ఫీడర్ చానెల్ పూడికతీత పనుల నిర్వహణకు సర్పంచి శ్రీకారంచుట్టారు. ఈసందర్భంగా సర్పంచి పార్కల రాంరెడ్డి మాట్లాడుతూ ఎండతీవ్రత పెరుగుతున్నందున ఉదయం7గంటల నుంచి 11గంటలవరకు నిత్యం 307 రూపాయల కూలీ పడేలా పనులు పూర్తిచేసుకునేలా కూలీలు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఎపిఓ రాంమోహన్, క్షేత్రస్థాయి సహాయకురాలు అనురాధ, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, గ్రామ అధ్యక్షులు వర్కల రమేశ్, ఉపసర్పంచి దమ్మీ నాగరాణికృష్ణ, వార్డు సభ్యులు చక్రపాణి, గోరేమియా, డప్పు అశోక్, తొవ్వల రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల మండలంలో విద్యుత్‌లో అంతరాయం

గుమ్మడిదల, జనవరి 28, ప్రభాతవార్త:
గురువారం 29.01.2026 132/33 కెవి సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 03.00 గంటల వరకు గుమ్మడిదల, జిన్నారం, బొంతపల్లి, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ, సోలార్ పరిశ్రమ, గడ్డపోతారం ఎస్ఎస్1, గడ్డపోతారం ఎస్ఎస్2 సబ్‌స్టేషన్లకు విద్యుత్‌లో అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఎడిఈ దుర్గాప్రసాద్ ఓప్రకటనలో తెలిపారు. ఉమ్మడిజిన్నారం మండలంలో ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఆయాగ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఆయనతోపాటు బొంతపల్లి ఏఈ రవీందర్, జిన్నారం ఏఈ తులసీరామ్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

నీటిపై తేలే బియ్యంలో పోషక విలువలు

-రేషన్‌షాపు బియ్యం ఎంతో విలువైనవి

నీటిపైతేలిన విలువైన పోషకాలు, అందులో కలిపే ఫోర్టిఫైడ్ బియ్యం

గుమ్మడిదల, జనవరి 28, ప్రభాతవార్త:
ప్రభుత్వ రేషన్‌షాపుల నుండి లభించే బియ్యంలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. కాని అది తెలియక ప్లాస్టిక్ బియ్యం కలవడం జరుగుతుందంటూ అమ్ముతున్నారు. ఎలాంటి పోషకాలు లేవు అని మార్కెట్‌లో అమ్ముతుంటారు. కానీ దానిలో మనిషికి కావలసిన పోషకాలు అందులో ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వం సరఫరా చేసే ఫోర్టిఫైడ్ బియ్యం ద్వారా ప్రజలకు ఆరోగ్యలాభాలు, ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సరఫరా చేస్తోంది. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి కీలకపోషకాలతో బలపరచిన ఈబియ్యం ప్రజల ఆరోగ్యానికి వరంగామారుతోంది.

ఆస్తిపన్ను చెల్లించేందుకు తరలిన అభ్యర్థులు

ఆస్తిపన్ను చెల్లించేందుకు తరలివచ్చిన మున్సిపల్ పోటీదారులు

జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:
మున్సిపల్ ఎన్నికలో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్న అభ్యర్థులు, అభ్యర్థులను బలపర్చేవారు తమ ఆస్తి పన్నులు చెల్లించేందుకు బుధవారం ఏర్పాటుచేసిన 13కౌంటర్లవద్దకు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో మున్సిపల్ కార్యాలయ ఆవరణ సందడిగా మారింది.

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు...
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేసిన ఏర్పాట్లను బుధవారం ఆర్‌డిఓ దేవేజ, డిఎస్‌పి సైదానాయక్, తహసీల్దార్ పి.దశరథ్, మున్సిపల్ కమిషనర్ జైత్రాం, సిఐ శివలింగం పరిశీలించారు. నామినేషన్‌లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లుచేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా, నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా సిఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో బందోస్తును ఏర్పాటుచేసినట్లు డిఎస్‌పి వివరించారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

సదాశివపేట, జనవరి 28, ప్రభాతవార్త:
శ్రీఅయ్యప్పస్వామి ఆలయ 28వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉ.5గం.లకు సుప్రభాతసేవ ఉ.6గం.లకు దీపారాధన, స్వామివారికి అభిషేకం తదుపరి పుణ్యహవాచనం, వాస్తు, నవగ్రహ, లక్ష్మీగణపతిహోమం, శిఖరప్రోక్షణ, ఉ.10గం.లకు 108కలశాలపూజ తదుపరి మూలవిరాట్‌కు జలాభిషేకం, ఉ.11గం.లకు పుష్పార్చన, పడిపూజ తదుపరి మహాప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

నామినేషన్ల స్వీకరణకు నోటిఫికేషన్ విడుదల

-మున్సిపల్ కమిషనర్ దశరథం

నామినేషన్ స్వీకరణకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జనవరి 28, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలు-2026ను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఈ ఎన్నికలప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఆధికారిక నోటిఫికేషన్‌ను మున్సిపల్ కమిషనర్ దశరథం, అధికారులు జారీచేశారు. గుమ్మడిదల మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని నామినేషన్ల స్వీకరణ కేంద్రంగా నిర్ణయించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్నివార్డులకు సంబంధించిన నామినేషన్లను ఆయావార్డుల ఆర్వోలు (రిటర్నింగ్ అధికారులు) స్వీకరించనున్నారు. నోటిఫికేషన్ విడుదలతో ఎన్నికల ప్రక్రియకు ఆధికారికంగా శ్రీకారంచుట్టినట్టయింది. ఇప్పటికే రాజకీయ పార్టీల నాయకులు, ఆశావహ అభ్యర్థులు ఎన్నికలబరిలో దిగేందుకు సన్నద్ధమవుతుండగా, స్వతంత్ర అభ్యర్థుల కదలికలు కూడా ఊపందుకున్నాయి.

నోటిఫికేషన్‌లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం.. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలు జరుగనున్నాయని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనానియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎన్నికలసమయంలో ఎలాంటి అక్రమాలకు తావివ్వబోమని స్పష్టంచేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యత కలిగినవిగా భావించబడుతున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ విడుదలతో పట్టణంలో ఎన్నికలసందడి నెలకొంది. రానున్నరోజుల్లో ప్రచారాలు, రాజకీయ సమీకరణలతో గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంగా రాజకీయవేడి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కార్యక్రమంలో ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి, ఈవోలు ప్రభాకర్, రాములు, ప్రత్యూష, సంగీత, అధికారులు పాల్గొన్నారు.

ఉషాగౌని గోవర్ధన్‌గౌడ్ నామినేషన్...
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్‌గౌడ్ మార్గదర్శకత్వం, ఆశీస్సులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో గుమ్మడిదల మున్సిపల్‌పరిధిలోని 18వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఉషాగౌని గోవర్ధన్‌గౌడ్ కాంగ్రెస్‌పార్టీ తరపున ఆధికారికంగా నామినేషన్ బుధవారం దాఖలుచేశారు. ఈసందర్భంగా గుమ్మడిదలలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. నామినేషన్ కార్యక్రమం గుమ్మడిదల రాజకీయాల్లో కాంగ్రెస్‌పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు

ప్రభుత్వ స్థలంలో బోర్డును బిగిస్తున్న రెవిన్యూ అధికారులు

కంది, జనవరి 28, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కందిలోని ప్రభుత్వస్థలం సర్వేనంబర్ 616లో బుధవారం రెవిన్యూ అధికారులు బోర్డును ఏర్పాటుచేశారు. ఇది ప్రభుత్వభూమి అని, ప్రభుత్వభూమిని కబ్జాచేస్తే కఠినచర్యలు తప్పవని ఆర్ఐ రంగయ్య, సర్వేయర్ కోటేశ్వర్‌లు హెచ్చరించారు.

రెడ్డిపల్లి గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం

నర్సాపూర్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:
నర్సాపూర్‌మండలం రెడ్డిపల్లిగ్రామంలో ఎడి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతివార్డులో పర్యటించి, స్థానికప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించిన ఎడి వెంకటరమణారెడ్డి, త్వరలోనే గ్రామానికి నూతనంగా 25కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ప్రస్తుతం మరమ్మతుల్లో ఉన్న విద్యుత్ స్తంభాలను పూర్తిగా పునరుద్ధరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ప్రజాబాట కార్యక్రమంలో సర్పంచి పద్మావతిఅశోక్‌గౌడ్, డిఈ రామేశ్వర్‌స్వామి, ఏఈ రామ్‌మూర్తి, వార్డుసభ్యులు అలాగే పెద్దసంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

బస్సు ఘటనపై పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

మాట్లాడుతున్న ఎంఈఓ బుచ్యానాయక్

శివంపేట, జనవరి 28, ప్రభాతవార్త:
మండలంలోని శ్రీకృష్ణ పాఠశాల బస్సు బ్రేకులు ఫెయిల్ అయిన ఘటనపై బుధవారం ఎంఈఓ బుచ్యానాయక్ సందర్శించి పరిశీలించారు. పాఠశాల యాజమాన్యంతో జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించడంతో డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించడం జరిగిందని, బస్సు ఫిటినెస్, ఇన్సూరెన్స్ పేపర్లు పరిశీలించారు. బస్సు ఫిటినెస్‌సర్టిఫికేట్ వచ్చే వరకు బస్సును నడపరాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు.

రామలింగేశ్వర ఆలయంలో శివస్వాముల పూజలు

న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లోని శ్రీరామలింగేశ్వర ఆలయంలో బుధ వారం శివస్వాములు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివుడిని స్మరిస్తూ ఆలపించిన పాటలు, చేసిన భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

-ఎంపిడిఓకు సమ్మె నోటీసు అందచేసిన సిఐటియు

ఎంపిడిఓకు సమ్మె నోటీసును అందచేస్తున్న సిఐటియు నాయకులు

న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటియు మండలాధ్యక్షులు సంగయ్య, గ్రామపంచాయతీ గౌరవ అధ్యక్షులు ఆనంద్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ షాగుప్తా ఇఫ్షాత్‌కు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు సంగయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను అమలులోకి తెచ్చేందుకు తీసుకువచ్చిన నోటిఫికేషన్‌ను రద్దుచేయాలని, విద్యుత్ సవరణ చట్టం- 2025ను ఉపసంహరించుకోవాలని, ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్‌చేశారు. ఫిబ్రవరి 12న జరుగనున్న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతంచేయాలని సంగయ్య సూచించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సెగ

-చెరకు రైతు కంట కన్నీరు

దగ్ధమైన చెరుకు పంటను పరిశీలిస్తున్న రెవిన్యూ అధికారులు

ఝరాసంగం, జనవరి 28, ప్రభాతవార్త:
విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మండల పరిధిలోని పొట్‌పల్లి గ్రామానికి చెందిన పేదరైతు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురయ్యాడు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... పొట్‌పల్లి గ్రామానికి చెందిన బేగరి రాములుకు చెందిన వ్యవసాయభూమిలో (సర్వేనంబర్121) విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో తరచూ అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ మారు సాగవుతున్న చెరకుపంట కోతదశలో ఉండగా మరోమారు అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో చెరకుతోట కాలిబూడిదయింది. తనకు వెంటనే పరిహారం చెల్లించాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటుకు తరలించాలని రాములు డిమాండ్‌చేశారు.

మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రైతుల అవగాహనసదస్సు

నర్సాపూర్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:
మల్లారెడ్డి యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, ఏకలవ్య గ్రామీణవికాస్ ఫౌండేషన్ కృషివిజ్ఞానకేంద్రం కార్యక్రమంలో భాగంగా పెద్ద చింతకుంట గ్రామంలో విద్యార్థులు పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు గ్రామపటాలు రూపొందించి, రైతులు ఎదుర్కొంటున్న ప్రధానసమస్యలను గుర్తించి సమస్యలచెట్టు రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమానికి తెలంగాణ రైతురక్షణసమితి వర్కింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ మిర్యాల హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు సిరి, వర్ష, త్రిశల, ఎ.వైష్ణవి, యశశ్రీ, వినూత్న, ఎం.వైష్ణవి, జయ, జహ్నావి, వాగ్దేవి, జాగృతి, పావని. తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ వైఫల్యాలే మా విజయానికి కారణం

-అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
-మున్సిపాలిటీలో 13మంది అభ్యర్థుల ప్రకటన

బిఆర్ఎస్ అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తున్న మున్సిపల్ బిఆర్ఎస్ ఇంఛార్జ్ నరహరిరెడ్డి

జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:
రాష్ట్రంలో రెండేన్ల పాలనలో కాంగ్రెస్ వైఫల్యాలే తమ అభ్యర్థుల విజయానికి దోహదం చేస్తాయని అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం అందోలుశివారులోని ఫంక్షన్ హాలులో మున్సిపల్ పరిశీలకులు నరహరిరెడ్డి, డిసిసిబి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డి తో కలిసి నిర్వహించిన సమావేశంలో అందోలు-జోగిపేట మున్సిపాలిటీకి సంబంధించి కొంత మంది అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిందని, కానీ ఇప్పటికీ వారు ఇచ్చిన హామీలు ఏవీకూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరని, వారికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీని బిఆర్ఎస్ కైవసం చేసుకోవటం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ ఇంఛార్జ్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరిరెడ్డి వార్డులలో పార్టీ తరపున టికెట్లు కేటాయించిన వారి వివరాలు వెల్లడించారు. ఇందులో మున్సిపల్ పరిధిలోని 4వ వార్డునుంచి మల్కల మాధవి, 5వ వార్డు నుంచి విజయలక్ష్మి, 7 నుంచి షకీల్, 8 నుంచి రత్నంగౌడ్, 9 వ వార్డు నుంచి శోభా నారాయణగౌడ్, 10 నుంచి రమాదేవి, 13 వ వార్డు నుంచి పట్లూరి శివశేఖర్, 14వ వార్డు నుంచి నాగజ్యోతి, 15వ వార్డు నుంచి ఇమ్రాన్‌ఖాన్, 16వ వార్డు నుంచి గాజుల రవి, 18 వ వార్డు నుంచి కట్టెల నాగజ్యోతి సంజీవ్, 19వ వార్డు నుంచి గడీల భారతి విఠల్‌గౌడ్, 20వవార్డు నుంచి డి.బి.నాగభూషణంలు పార్టీ అభ్యర్థులుగా ప్రకటించారు. మిగిలిపోయిన వార్డులకు గురువారం ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ పి.నారాయణ, జోగిపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సారశ్రీధర్, నాయకులు చాపల వెంకటేశం, అర్ఫత్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిని సన్మానించిన ప్రజలు



మాజీ ఎమ్మెల్సీని సన్మానిస్తున్న ఆర్ఆర్‌నగర్ కాలనీవాసులు

రామచంద్రాపురం, జనవరి 28, ప్రభాతవార్త:
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీ నూతన అధ్యక్షులు ఎన్నికైన వెన్నవరం మల్లారెడ్డి కాలనీవాసులతోకలిసి బుధవారం మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీప్రముఖులు విష్ణువర్ధన్‌రెడ్డి, విఠల్, మల్లేశం, విశ్వనాథం, సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్, రాకేష్, రామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు అభ్యర్థిత్వం ఖరారు

-స్వంతగూటికి మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్‌కుమార్

మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తుపాకుల సునీల్‌కుమార్

జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:
అందోలు-జోగిపేట మాజీ కౌన్సిలర్, జోగిపేట బిఆర్ఎస్ నాయకుడు తుపాకుల సునీల్‌కుమార్ తిరిగి స్వంతగూటికి చేరుకున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని తొమ్మిదో వార్డుకు చెందిన యాభైమంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కాంగ్రెస్ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, ఆయనకు అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నుంచి ఆయనకు కాంగ్రెస్‌పార్టీ టికెట్‌ను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయనవెంట కాంగ్రెస్ సీనియర్‌నాయకులు ఎస్.క్రిష్ణారెడ్డి, ఎస్.సురెందర్‌గౌడ్, జగన్మోహన్‌రెడ్డి, పట్లోల్ల ప్రవీణ్‌కుమార్, గూడెం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన దాదాయపల్లి సర్పంచి

మంత్రి దామోదర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

టేక్మాల్, జనవరి 28, ప్రభాతవార్త:
తెలంగాణరాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహను బుధవారం సంగారెడ్డిలోని ఆయననివాసంలో టేక్మాల్ మండలపరిధిలోని దాదాయపల్లి గ్రామసర్పంచి నర్సింహరావు దేశ్‌పాండే మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని ఆయన కోరారు. ఇందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందిస్తూ గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా తాను కృషిచేస్తానన్నారు. సమస్యల పరిష్కారానికి నిధులుమంజూరు చేస్తానన్నారు.

సదాశివపేట మున్సిపాలిటీలో వసూళ్ల పర్వం

పన్ను బకాయిలు చెల్లిస్తున్న అభ్యర్థులు

సదాశివపేట, జనవరి 28, ప్రభాతవార్త:
మైకులు పెట్టి అరిచి గీపెట్టినా కూడా కట్టని పన్ను బకాయిలను బుధవారం సదాశివపేట మున్సిపాలిటీలో ప్రజలు విరగబడి వారి బకాయిలను కట్టేస్తున్నారు. వివరాలలోకి వెళితే, మునిసిపాలిటీ వార్డు కౌన్సిలర్‌గా పోటీచేసే అభ్యర్థులు వారికి సంబంధించిన ఆస్తిపన్నులు గాని, కుళాయిపన్నులుగాని, ఇతరత్రా పన్నులు పురపాలక సంఘానికి బాకీ ఉన్నట్లు అయితే వారి నామినేషన్ తిరస్కరణకు గురి అవుతుంది. అందువలన పురపాలకసంఘానికి ఎలాంటి బాకీ ఉండకూడదన్న ఎన్నికల నిబంధనప్రకారం పోటీచేసే అభ్యర్థులు వారికి సంబంధించిన పన్ను బకాయిలను చెల్లించడానికి పోటీ పడుతున్నారు. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే నామినేషన్ వేయడానికి ఇంకా రెండురోజులు గడువు మాత్రమే ఉండడంతో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించడానికి అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధంచేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు.

ఎన్నికల నియమావళి కఠినంగా అమలు

-ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి

గుమ్మడిదల, జనవరి 28, ప్రభాతవార్త:
గుమ్మడిదల మండల ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి బుధవారం మాట్లాడుతూ, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ఎవ్వరూ పోలీసుల అనుమతిలేకుండా ర్యాలీలు నిర్వహించకూడదని, సమావేశాలు కండక్ట్ చేయకూడదని స్పష్టంచేశారు. అదేవిధంగా మున్సిపాలిటీపరిధిలో బెల్ట్‌షాపులు కొనసాగించడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతిలేదని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్‌కేసులు నమోదుచేస్తామని, శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు బాధ్యతగావ్యవహరించాలని ఎస్సై విజ్ఞప్తిచేశారు.

లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేయాలి

-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు

జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:
లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ పెద్ద ఎత్తున కార్మికులకు మోసం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణమే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని లేకుంటే కేంద్రప్రభుత్వంపై పోరాటమే అని హెచ్చరించారు. ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్తసమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య, నాయకులు సూర్యకాంత్, నరసింహారెడ్డి, నాగన్న, అజీమ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.